MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 16-04-2026

# యువతకు 'గ్లోబల్' ఉపాధి: మంత్రి వివేక్ వెంకటస్వామి

- యువతకు 'గ్లోబల్' ఉపాధి: మంత్రి వివేక్ వెంకటస్వామి
- జర్మనీ, జపాన్‌లలో నెలకు రూ. 2 లక్షల వేతనంతో ఉద్యోగాలు
- మందమర్రిలో 'టామ్‌కామ్' మోడల్ శిక్షణ కేంద్రం
- రూ. 4,000 కోట్లతో ఏటీసీల ఏర్పాటు..
  25 వేల మందికి నైపుణ్య శిక్షణ
- గిగ్ వర్కర్ల భద్రతకు కొత్త చట్టం.. దళారులను నమ్మి మోసపోవద్దు



02



# నగరం భగభగ

గ్రేటర్‌లో ఎండలు భగ్గుమంటున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు దాటి నమోదవుతుండటంతో ఎండ వేడికి తట్టుకోలేక జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం 8గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. మధ్యాహ్న సమయానికి నిప్పులు గక్కినట్లు భానుడు తన ప్రతాపం చూపుతుండటంతో జనం బయటకు రావడానికి జంకుతున్నారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 40.6, కనిష్ఠం 27.4డిగ్రీలు, గాలిలో తేమ 25శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15:**

గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్‌వోటీ, గచ్చిబౌలి పోలీసులు గచ్చిబౌలి మసీదుబండ కొండాపూర్‌లో సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ప్రేమ్ ప్రకాష్‌చౌదరి (43) అనే వ్యక్తి గంజాయి చాక్లెట్లను విక్రయిస్తుండడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 1227 గ్రాముల గంజాయి చాక్లెట్లను, 147 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

**కొల్తూరులో గంజాయి ముఠా అరెస్ట్**

శామీర్‌పేట, ఏప్రిల్ 15: జినోమి వాలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొల్తూరు గ్రామంలో గంజాయి అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ గోపగాని గురువయ్య తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు, ప్రత్యేక దళం (ఎస్‌వోటీ) సంయుక్తంగా దాడులు నిర్వహించి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో కార్తీక్, సంజయ్ కుమార్, యుగేందర్‌రెడ్డి, రవి, మధులు గంజాయి విక్రయానికి పాల్పడుతుండగా, ప్రశాంత్ గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మొత్తం 2.800 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.



02

# యువతకు 'గ్లోబల్' ఉపాధి: మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, ఏప్రిల్ 15 (క్రైం మిర్రర్) :** తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. బుధవారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విదేశీ ఉద్యోగాల కోసం ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక కార్యక్రమాలను వివరించారు.



**మందమర్రిలో టామ్‌కామ్ శిక్షణ కేంద్రం**

సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు ఏమందమర్రిలో ప్రత్యేకంగా 'టామ్‌కామ్ మోడల్ సెంటర్'ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. సింగరేణి సంస్థలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వేదికగా ఈ శిక్షణ కార్యకలాపాలు సాగుతాయని, స్థానిక యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**జర్మనీ, జపాన్‌లలో భారీగా అవకాశాలు**

ప్రస్తుతం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో సాంకేతిక నిపుణులు, నర్సులకు విపరీతమైన డిమాండ్ ఉందని మంత్రి తెలిపారు.నెలకు రూ. 2 లక్షలకు పైగా వేతనం పొందే అవకాశం ఉంది.ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వమే నాలుగు నెలల పాటు జర్మన్, జపనీస్ భాషల్లో పూర్తి స్థాయి శిక్షణ ఇప్పిస్తుంది. జర్మనీ ఏటా 90 వేల వీసాలు జారీ చేసేందుకు సిద్ధంగా ఉందని, ఈ అవకాశాన్ని యువత అందుకోవాలని పిలుపునిచ్చారు.

**రూ. 4,000 కోట్లతో ఐటిఐల ఆధునీకరణ**

రాష్ట్రంలోని ఐటిఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని, దీని కోసం ప్రభుత్వం రూ. 4,000 కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. వీటి ద్వారా ఏటా 25 వేల మంది యువతకు డ్రోన్ టెక్నాలజీ, సోలార్ పవర్ వంటి ఆధునిక రంగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షకు పైగా ఉద్యోగాలను కల్పించిందని, నిరుద్యోగ నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు**

విదేశీ ఉద్యోగాల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే ప్రైవేట్ ఏజెంట్లు, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి యువతను హెచ్చరించారు. ప్రభుత్వ సంస్థ అయిన టామ్‌కామ్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఇక్కడ పారదర్శకమైన నియామక ప్రక్రియ ఉంటుందని భరోసా ఇచ్చారు.

గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత

డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్ల వంటి అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం'తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్'ను తీసుకువస్తున్నామని, ఇది దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. వారికి మెడికల్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# నిమ్జ్ భూముల స్వాధీనం 45 రోజుల్లో పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 15:** జహీరాబాద్ పారిశ్రామిక వాడలోని జాతీయ పెట్టుబడి మరియు తయారీ మండలి పరిధిలో మొదటి దశలో సేకరించిన 3245 ఎకరాల భూమిని 45 రోజులలో పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ భూమిని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు వెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, నిమ్జ్, టీజీఐఐసీ అధికారులు, ఏఈఓలు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిమ్జ్ ఫేజ్× పరిధిలో మిగిలి ఉన్న ఎల్గోయి, సిద్ధాపూర్, చిలేపల్లి, ముంగి, రుక్మాపూర్, హద్నూర్ గ్రామాల్లో భూముల స్వాధీనానికి ప్రత్యేకంగా 6 బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి బృందంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు సమీక్ష ద్వారా పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. ఫెన్సింగ్ క్లియరెన్స్, రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల కోత పూర్తైన వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా ఫెన్సింగ్ తొలగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అలాగే చెట్లు, పొదలు, రాళ్లు వంటి అవరోధాలను తొలగించి భూమిని సమానంగా లెవెలింగ్ చేయాలని, రోడ్ల లొకేషన్‌ను ఖరారు చేసి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విట్టల్, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, డీఎస్పీ సైదులు నాయక్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుడి కుటుంబానికి మాజీ ఎంపీ బూర అండ

**తుర్కయంజాల్, ఏప్రిల్ 15:** తెలంగాణ ఉద్యమకారుడు, తుర్కయంజాల్ బ్రాహ్మణపల్లి వాసి నక్క జంగయ్యగౌడ్ కుటుంబానికి భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అండగా నిలిచారు. బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జంగయ్యగౌడ్ బుధవారం హైదరాబాద్‌లో బూర నర్సయ్యగౌడ్‌ను కలిశారు. కాలేయం సమస్యతో బాధపడుతున్న తన కుమార్తె అనూష పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా బూర మాట్లాడుతూ అనూష వైద్యానికి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రప్రభుత్వ పథకం కింద రూ.2.50లక్షలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...




**పుర అధ్యక్షురాలు బృంగి రత్నమాల**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంగన్వాడి సెంటర్ల లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కల్వకుర్తి పురపాలిక అధ్యక్షురాలు బృంగి రత్నమాల తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ ఛైర్మెన్ శానవాజ్ ఖాన్ తో కలిసి అంగన్వాడీ సీడీపీఓ, ఐసిడిఎస్ సూపర్ వైజర్, అంగన్ వాడి టీచర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్వాడిలకు పక్క భవనాలు, వాటిలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సుమారు 15 అంగన్వాడీలకు స్వంత భవనాలు లేవని వాటికీ మున్సిపల్ నుండి స్థలాలు కేటాయించి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# స్లాబ్ నిర్మాణం పనులను పరిశీలించిన వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణంలోని ఉర్దూ ఘర్ షాదీఖానాలో నూతనంగా నిర్మిస్తున్న కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ స్లాబ్ పనులను బుధవారం కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ శానవాజ్ ఖాన్, ఏఈ షబ్బీర్ తో కలిసి పరిశీలించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా, వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# మునుగోడు ఆశ..రాజన్న శ్వాస..

సేవలో సాటిలేని నాయకుడికి దక్కాలి మంత్రి పీఠం!

మంత్రి పదవిపై అధిష్టానం వంచన ఎందుకు?.

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజకీయ చిత్రపటంలో, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ప్రత్యేక నాయకుడు. కేవలం అధికారం కోసం రాజకీయాలు చేసే నాయకుల మధ్య, తన సంపాదనను ప్రజల కోసం ఖర్చు చేస్తూ, ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ, భరోసా ఇచ్చే ఆయన శైలి అద్వితీయం. మునుగోడు ప్రజలు ఆయనను కేవలం ఒక ఎమ్మెల్యేగా చూడటం లేదు, ఒక పెద్ద దిక్కుగా, ఒక ఆపద్బాంధవుడిగా కొలుస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి చేసిన సేవలు, ఏ రాజకీయ పదవికి తక్కువ కావు. తన తల్లి స్మృత్యర్థం స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్, ద్వారా ఆయన చేసిన పనులు అసంఖ్యాకం. మునుగోడులో వేలాది మంది కంటి సమస్యలతో బాధపడుతుంటే, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, స్వయంగా దగ్గరుండి శస్త్రచికిత్సలు చేయించారు. వందలాది మందికి కంటి చూపును ప్రసాదించిన 'రాజన్న'పై ప్రజల్లో అపారమైన గౌరవం ఉంది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల, కోసం ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఇది ఎంతో మంది గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు ప్రాణవాయువులా మారింది. కరోనా కష్టకాలంలో కొండంత అండగా నిలిచారు ఆయన. ప్రపంచమంతా భయంతో వణికిపోతున్న వేళ, రాజగోపాల్ రెడ్డి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల్లోకి వెళ్లారు. సుమారు 10 నుండి 15 కోట్ల రూపాయల సొంత నిధులతో, నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో, ఎంతో మందికి ఇంజనీరింగ్, మెడిసిన్ ఫీజులు చెల్లించి వారి భవిష్యత్తుకు బాటలు వేశారు.

**మంత్రి పదవితోనే మునుగోడు అభివృద్ధి**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి అనివార్యమనే చెప్పుకోవాలి.మునుగోడు అంటేనే ఫ్లోరోసిస్ శాపం. దశాబ్దాలుగా ఈ ప్రాంతం వెనుకబడి ఉంది. రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా నిధులు తెస్తున్నప్పటికీ, ఒక మంత్రిగా ఆయనకు ఉండే అధికారం, ప్రభావం మునుగోడు దశను మార్చగలవు. డిండి ప్రాజెక్టులు పూర్తి కావాలని, నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలనేది ఆయన కల. అది మంత్రి పదవి ద్వారానే సులభతరం అవుతుంది.

**నిబద్ధతకు దక్కని ఫలితం?**

కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు, తెలంగాణలో పార్టీ




పునర్వైభవం కోసం రాజగోపాల్ రెడ్డి చేసిన కృషి ఎనలేనిది. పార్టీ కోసం తన పదవిని త్యాగం చేసి ఉపఎన్నికకు వెళ్లిన ధైర్యశాలి ఆయన. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని అధిష్టానం మాట ఇచ్చింది. కానీ నేడు క్యాబినెట్ లో చోటు కల్పించకుండా, మొండిచేయి చూపడంపై మునుగోడు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే నాయకుడు, సొంత ప్రభుత్వం తప్పు చేసినా ప్రశ్నించే నైజం ఉన్న నాయకుడు కాబట్టే, ఆయనను పక్కన పెడుతున్నారా? అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అధికార పార్టీలోనే ఉన్నప్పటికీ, రాజగోపాల్ రెడ్డి ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ఆయన ముందుంటున్నారు. తన నియోజకవర్గానికి అన్యాయం జరిగితే అసెంబ్లీలో, గర్జించడానికి కూడా ఆయన వెనకాడటం లేదు. ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ అలాంటిది. దమ్మున్న లీడర్‌కు దక్కాల్సిన గౌరవం, రాజగోపాల్ రెడ్డి అంటే ఒక వ్యక్తి కాదు, ఒక వ్యవస్థ. పార్టీలతో సంబంధం లేకుండా, ఏ జెండా పట్టుకున్నా గెలిచి వచ్చే మాస్ లీడర్. మునుగోడు ప్రజలను కన్నబిడ్డల వలె చూసుకుంటున్న, ఈ ఆపద్బాంధవుడికి మంత్రి పదవి దక్కకపోవడం ఆ ప్రాంత అభివృద్ధికి అడ్డంకిగా మారింది. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా కఠినత్వం వీడి, మునుగోడు ప్రజల ఆకాంక్షను గుర్తించి, రాజగోపాల్ రెడ్డికి తగిన పదవిని ఇచ్చి గౌరవించాలి. అప్పుడే తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్యానికి, నిబద్ధత కలిగిన నాయకత్వానికి గుర్తింపు లభిస్తుంది.



## మున్సిపల్ కో -ఆప్షన్ పదవులకు నామినేషన్ దాఖలు

**చౌటుప్పల్,ఏప్రిల్ 15,క్రైమ్ మిర్రర్:** శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో బుధవారం మున్సిపాలిటీ కో-ఆప్షన్ పదవులకు అభ్యర్థులు తమ నామినేషన్లను మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డికి అందజేశారు.నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు దాఖలు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ నబీబీ జానీబాబు, సందగల్ల విజయ సతీష్, పస్తం గంగారాములు, మహ్మద్ నస్రిన్ సుల్తానా ఖయ్యూం, బాబా షరీఫ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ,వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కౌన్సిలర్లు కొనసం రాకేష్ రెడ్డి,ఉడుగు జ్యోతి రమేష్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మత్స్యకారి సంఘం అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, షాది ఖాన్ చైర్మన్ కరీం, యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్, ప్రముఖ న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్,కానుగు వెంకటయ్య,దేవాలయ ధర్మకర్తలు వర్కాల వెన్నెల రవి గౌడ్, కామ్మెట్టి చంద్రశేఖర్,పల్సం సత్యం,ఆవుల యేసు, నల్ల నరసింహ వీరమల్ల సత్తయ్య గౌడ్, వర్కాల రాము గౌడ్, మాదాని ఎల్లప్ప,ఉడుగు వెంకటేష్,ఎజాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫారంను ప్రారంభించిన మొగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు తాళ్లసింగారం గ్రామానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని స్థానిక నాయకులతో కలిసి వారి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానున్నదని సంతోషం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతి వార్డులో మౌలిక వసతులు మెరుగుపరచడం తమ లక్ష్యమని అన్నారు. ట్రాన్సఫార్మర్లు ప్రారంభించడంతో స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్,ఏ ఈ సతీష్ కుమార్, కౌన్సిలర్ కొనసం రాకేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దొనకొండ కృష్ణ,శ్రీశైలం, గణేష్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో అవగాహన సదస్సు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో 8 వ పోషక ప్రకాడ పోషకపక్షం కార్యక్రమాన్ని



నిర్వహించారు ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్టు ఏసీ డిపిఓ వెంకటమ్మ హాజరై గర్భిణీ బాలింతలు చిన్నారి తల్లులకు ఏ విధమైన ఆహారం తీసుకోవాలి, చిన్నారి తల్లిదండ్రులకు దశ సంరక్షణ మరియు విద్య పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎం సుజాత, బి గీత పి.సత్యవతి, మమత అనసూయ, చిన్నారులు చిన్నారి తల్లులు తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మకు హాజరైన

సల్ల రాజు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలానికి చెందిన బేడ బుడగ జంగాల రాష్ట్ర నాయకులు సల్ల రాజు రామన్నపేట పట్టణానికి చెందిన సల్ల చిన్న రామచంద్రు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గంగయ్య, యాదగిరి,లక్ష్మణ్ ,స్వామి రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు





## ప్రమాదాల నివారణ లక్ష్యం... అగ్నిమాపక వారోత్సవాలు..!

**చౌటుప్పల్,ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ బస్టాండ్ లో అగ్నిమాపక సిబ్బంది ప్రయాణికులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి బి.శివాజీ మాట్లాడుతూ... ధూమపానం అలవాటు కలిగిన వ్యక్తులు అజాగ్రత్తగా కాల్చిన బీడీ,సిగరెట్లను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని తెలిపారు. దీనివలన అగ్ని ప్రమాదాలు సంబంధించి సమీపంలోని భవనాలకు, తోటలకు మంటలు వ్యాప్తి చెంది ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలను ఎలా నివారించాలో అగ్నిమాపక సిబ్బంది ప్రయాణికులకు డెమో ద్వారా చూపించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు జి.నగేష్, కె శేఖర్, నాగరాజు, ఏ రాజేష్ పాల్గొన్నారు.

### సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జిగా వల్కి దిలీప్ నియామకం



**చౌటుప్పల్, ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, దామెర గ్రామానికి చెందిన వల్కి దిలీప్ ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వల్కి దిలీప్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జిల్లా ఇన్చార్జీలు దుబ్బాక చంద్రిక, పాలడుగు నాగార్జున,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

### ఎల్ ఓ సి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన దేశిరెడ్డి నరసింహారెడ్డి ఇటీవల అనారోగ్య కారణంగా పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో చేరడం జరిగింది.ఆయనకు చికిత్స నిమిత్తం సర్జరీకి అవసరమైన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన 2,50,000 రూపాయలను ఎల్ ఓ సి చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆయన కుమారుడు దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ మచ్చగిరిగుట్ట మాజీ చైర్మన్ నరేష్ రెడ్డి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,రెడ్ల రేపాక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్ అక్కంపల్లి గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి అక్కంపల్లి ఉప సర్పంచ్ నిమ్మల కృష్ణ ముదిరాజ్,రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ బుంగపట్లరామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన







**చౌటుప్పల్,ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ -అలైవ్ క్యాంపెయిన్ -2026 ప్రోగ్రామ్ లో భాగంగా యాదాద్రి జిల్లాలో రోడ్డు భద్రత కార్యక్రమంను ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహించే రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై సీఐ జీ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ చైతన్య స్కూలు యాజమాన్యం సహకారంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలపై పలు సూచనలు,సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ జి మన్మధ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులు సురక్షితంగా రోడ్డు దాటడంపై పూర్తి అవగాహనను కలిగి ఉండాలని సూచించారు. తల్లిదండ్రులతో కలిసి ద్వి చక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించడం మరచిపోతుందని తెలిపారు. కారులో ప్రయాణించేటప్పుడు కూడా ప్రతి ఒక్కరు సీటబెల్ట్ వాడాలని దాని ద్వారా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. అలాగే విద్యార్థులు ప్రతిరోజు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు క్యూ పద్ధతిని పాటించాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు స్కూల్ ప్రాంతాల్లో వాహనాలను వేగంగా నడపవద్దని సూచించారు. హెల్మెట్ వాడకం, ట్రిపుల్ రైడింగ్ నివారణపై అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులకు విద్యార్థులు రహదారి భద్రత నియమాలను తెలపాలని తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు స్కూల్ వద్ద వేగ నియంత్రణ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం పిల్లలు తల్లిదండ్రులకు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలి అని వాటి యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ లేఖలు రాసే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో మానవహారం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి.మన్మధ కుమార్ , చౌటుప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్, ఎస్సై ఉపేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో పిల్లర్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




**చౌటుప్పల్, ఏప్రిల్ 15,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పిల్లర్లతో ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ చౌటుప్పల్ మండల కౌన్సిల్ సమావేశం ఉడుత రామలింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..గతంలో చౌటుప్పల మున్సిపాలిటీలో పాత ఎమ్మార్వో కార్యాలయం నుండి వలిగొండ రోడ్డు వరకు పిల్లర్లతో కూడిన బ్రిడ్జిని నిర్మిస్తున్నామని చెప్పి ఇప్పుడు పిల్లర్లతో కాకుండా మట్టికట్టతో బ్రిడ్జి నిర్మించి తంగడిపల్లి రోడ్డు, వలిగొండ రోడ్డు వద్ద మాత్రమే పిల్లర్లు వేయడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. చౌటుప్పల్ బస్టాండ్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఇవ్వకపోవడం వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి చౌటుప్పల్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీలో పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, అదే విధంగా ఈ పనులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి , మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, బత్తుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, దాసరి అంజయ్య, నీళ్ల బిక్షపతి, రోషన్ గారి అంజయ్య, కుంటి పాపయ్య, దాసరి మనోహర్ లు పాల్గొన్నారు.

# మహమ్మద్ జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా మోతె వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



## ప్రజా పాలన- ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో బి.సందీప్ కుమార్



**చౌటుప్పల్,ఏప్రిల్ 15,క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం చౌటుప్పల్ మండల స్థాయిలో ఈనెల 16వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు "ప్రజా పాలన- ప్రగతి నివేదిక"- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో బి. సందీప్ కుమార్ పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రారంభించబోయే కొత్త పథకాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్ళుటకు వీలుగా వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సమస్త మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొంటారని ఇట్టి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐటీ హబ్‌లో ఉద్యోగ మోసాల నివారణ పై సమావేశం....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్‌లోని ఐటీ హబ్ ప్రాంతంలోని ఐస్ప్రౌట్ భవనంలో కో-వర్కింగ్ స్పేస్ ప్రొవైడర్లతో ఉద్యోగ మోసాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డీసీపీ ఉద్యోగ మోసాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్గనిర్దేశం చేశారు. కో-వర్కింగ్ స్థలాలను అద్దెకు ఇచ్చేముందు సంబంధిత సంస్థల నేపథ్యం, కార్యకలాపాలు, అందిస్తున్న ఉద్యోగాల స్వరూపం, శిక్షణ విధానం, శిక్షణ పొందుతున్న వారి సంఖ్య, గత చరిత్ర, కేసుల వివరాలు వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సంస్థలపై సమగ్ర నేపథ్య పరిశీలన చేయడం ద్వారా మోసాలను నివారించవచ్చని తెలిపారు. సమావేశంలో మాదాపూర్ డివిజన్ ఏసీపీ, మాదాపూర్ మరియు రాయదుర్గం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## శేరిలింగంపల్లి జోన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన సిఎంసి కమిషనర్ శ్రీమతి జి సృజన

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై సిఎంసి కమిషనర్ శ్రీమతి జి సృజన ఐఏఎస్ బుధవారం జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్., ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యూబీడీ యూసీడీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలోని ముఖ్య అంశాలు గడువులోగా పనులు పూర్తి: ప్రస్తుతం కొనసాగుతున్న పనులన్నింటినీ '99 రోజుల ప్రోగ్రాం'లో భాగంగా జూన్ 2అ,, 2026 లోపు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. కనీసం 190 పనులను ఈ గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. రోడ్ల నిర్వహణ జోన్‌లోని అన్ని రోడ్లకు ఎండ్-టు-ఎండ్ కార్పెటింగ్ చేయాలని, ఎక్కడా గుంతలు లేకుండా జూన్ 2 లోపు మరమ్మతులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. మురుగునీటి కాలువల పూడికతీత: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ చివరి నాటికి జోన్ అంతటా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం: వీధి దీపాల సమస్యలపై అసిస్టెంట్ ఇంజనీర్లు తక్షణమే స్పందించాలని, ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఆస్తుల వివరాలు క్రీడా ప్రాంగణాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రభుత్వ ఆస్తుల పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ఖాళీ స్థలాలకు 10 రోజుల్లోపు హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత మరియు దోమల నివారణ చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు మే చివరి నాటికి పూర్తి కావాలని, దోమల నివారణకు ప్రతి 10 రోజులకు ఒకసారి ప్రతి ప్రాంతంలో ఫాగింగ్/స్ప్రేయింగ్ జరిగేలా షెడ్యూల్ రూపొందించాలని కమిషనర్ తెలిపారు. జంక్షన్ల సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (సీ ఎస్ ఆర్ )నిధులను వినియోగించుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, విభాగాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.




## బిడిఎల్ భానూర్ సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో అగ్నిమాపక సేవా దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** బిడిఎల్ భానుర్ సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిడిఎల్ భానుర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎల్. కిషన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అసిస్టెంట్ కమాండెంట్/ఫైర్ శ్రీ అర్షద్ అలీ ఖాన్ ముఖ్య అతిథికి మరియు హాజరైన ఇతర ప్రముఖులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో, 1944 సంవత్సరంలో బాంబే డాక్‌యార్డ్‌లో మరియు ఆ తర్వాతి సంవత్సరాలలో జరిగిన అగ్నిప్రమాదాలలో మరణించిన అగ్నిమాపక సిబ్బందికి షహీద్ స్మారక్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం, అక్కడికి వచ్చిన ఇతర అధికారులు మరియు ప్లాంట్ ఉద్యోగులు కూడా పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, 14 ఏప్రిల్ 2026 నుండి 14 ఏప్రిల్ 2026 వరకు గల అగ్నిమాపక నివేదికను యూనిట్ కమాండర్ డిప్యూటీ కమాండెంట్ శ్రీ సి. శ్రీరామ్ తేజస్వి సమర్పించారు. బిడిఎల్ భానుర్ సిఐఎస్ఎఫ్ యూనిట్ యొక్క ఫైర్ వింగ్, నేడు ప్రారంభించబడుతున్న అగ్నిమాపక సేవా వారోత్సవాలను నిర్వహిస్తోంది. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, ప్లాంట్ ఉద్యోగులు, సాధారణ పౌరులు మరియు ఇతరులకు అగ్ని భద్రతపై అవగాహన కల్పించడమే అగ్నిమాపక సేవా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గతంలో జరిగిన వివిధ రకాల అగ్ని ప్రమాదాలను వివరిస్తూ, అగ్ని భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు మరియు మార్గదర్శకాలను మన ఆచరణాత్మక జీవితాలలో అలవర్చుకున్నప్పుడే అగ్నిమాపక సిబ్బందికి నిజమైన నివాళి అర్పించగలమని ఆయన అన్నారు. అటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేలా లేదా వాటి సంఖ్య తగ్గేలా మనం చర్యలు తీసుకోవాలి. ఈ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా, భానుర్‌లోని బీడీఎల్ సీఐఎస్ఎఫ్ యూనిట్ అగ్ని భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన తెలియజేశారు. భానుర్‌లోని బీడీఎల్ సీఐఎస్ఎఫ్ యూనిట్ యొక్క ఫైర్ వింగ్, బీడీఎల్ భానుర్‌లోని డీఏవీ పాఠశాల, ఎద్దుమైలారంలోని పీఎంకేవీ ఓడీఎఫ్ పాఠశాల మరియు భానుర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది మరియు పిల్లల కోసం వివిధ పోటీలతో పాటు ప్రథమ చికిత్స మరియు అగ్నిమాపక శిక్షణను నిర్వహిస్తోంది. ఇంకా బీడీఎల్ ఆసుపత్రి, ప్లాంట్ సిబ్బంది, ఉద్యోగులు మరియు కార్మికులు, సీఐఎస్ఎఫ్ భద్రతా విభాగం దళ సభ్యులు మరియు సీఐఎస్ఎఫ్, బీడీఎల్‌కు చెందిన మహిళా గృహిణుల కోసం కూడా ఈ శిక్షణలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో వారి ఇంటి భద్రత గురించి, అగ్ని ప్రమాదాలకు గల కారణాల గురించి మరియు వాటిని వారి సొంత స్థాయిలో ఎలా ఆర్పివేయాలో సమాచారం ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దీణూ భానుర్ సైట్ కార్యనిర్వాహక సంచాలకుడు శ్రీ ఎల్. కిషన్, తన ప్రసంగంలో సి ఐ ఎస్ ఎఫ్ అగ్నిమాపక విభాగం ఫైర్ వింగ్ పనితీరును అభినందించారు మరియు ఆ విభాగంపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సి ఐ ఎస్ ఎఫ్ కు అవసరమైన అన్ని ఆధునిక మరియు అత్యాధునిక అగ్నిమాపక పరికరాలను బి.డి.ఎల్. భానుర్ యాజమాన్యం సమకూరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం చివరలో, తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి హాజరైన ప్రముఖులకు కృతజ్ఞతా వందనాలు సమర్పించారు





# తూప్రాన్ పేట బాలికల ఎంజేపీటీ జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి...**

**జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి**



**చౌటుప్పల్,ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలికల పాఠశాల,కళాశాలను జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్లో పారిశుద్ధ్యం, మెనూ పాటింపును ఆమె పరిశీలించారు. హాస్టల్లో పరిశుభ్రత నిర్వహణలో అలసత్వం వహించకూడదని ఆమె సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. బాధ్యతారహితంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులను కలిసి వారికి అందుతున్న పలు వసతులపై ఆరా తీశారు.విద్యార్థులు పాఠశాల వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ పేట గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

**భువనగిరి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 15. క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను తనిఖీ చేశారు. డాక్టర్లు,సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు.ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ప్రతిరోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందిస్తున్నారా అని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు డాక్టర్లు, సిబ్బంది మంచిగా చూస్తున్నారా అని ఆరా తీశారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ప్రతిరోజు శుభ్రపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి...

**ట్రాఫిక్ రూల్స్ పాటించండి:**

**సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.....**

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎల్ఎచ్ యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు మరియు సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు . విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఇది రోడ్డు భద్రత యొక్క ఆవశ్యకతను సభలో ఉన్న వారందరికీ స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాదాల తీవ్రతను విద్యార్థులకు వివరిస్తూ, గతంలో తమ కుటుంబాల్లో ఎవరికైనా ప్రమాదాలు జరిగాయా అని సీపీ అడగగా, పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భం గా దీక్షిత మాట్లాడుతూ...2001 సమయంలో మా నాన్నగారు ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రమాదంలో ఆయన తన రెండు కాళ్లను కోల్పోయారు. ఆ అనుకోని సంఘటన వలన మా కుటుంబానికి కోలుకోలేని దెబ్బ తగిలించింది. అంతే కాకుండా మా జీవితాలను ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా పూర్తిగా మార్చివేసింది. అదే సమయంలో నేను కూడా రోడ్డు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఒక చిన్న అజాగ్రత్త ఎంతటి పెద్ద విషాదానికి దారి తీస్తుందో మేము అనుభవించాం. ఆ ఘటనలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందుకే పోలీసులు మరియు అధికారులు చెబుతున్నట్లుగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, అది జరగకముందే జాగ్రత్తపడటం ఎంతో ముఖ్యము. రోడ్డుపై మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు మన ప్రాణాలను మాత్రమే కాదు, మనపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా కాపాడుతాయి. కాబట్టి బాధ్యతగా వాహనాలు నడుపుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా జీవిద్దాం అన్ని ఆమె తెలుపుతూ మరో రోడ్డు ప్రమాద



బాధితుడు, విద్యార్థి ఆల్బర్ట్ మాట్లాడుతూ..నేను ఒక ప్రమాదానికి గురయ్యాను, నాకు తీవ్ర గాయాలయ్యాయి. అది నాకు ఎంతో గుణపాఠాన్ని నేర్పింది. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎడమ, కుడి వైపుల గమనిస్తూ ఉండటం మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం చాలా ముఖ్యం. నాకు ఎదురైన ఆ అనుభవం ద్వారా నేను తెలుసుకున్నది ఏమిటంటే, ప్రయాణంలో వేగం కంటే ప్రాణం ముఖ్యం. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు చిన్ స్ట్రాప్(హెల్మెట్ బెల్ట్ ) ను సరిగ్గా పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరుకుంటున్నాను." ఈ సందర్భం గా రియా మాట్లాడుతూ...తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు, సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. మనం బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంట్లో మన కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం మన బాధ్యత అని, కుటుంబం కోసం జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ సదస్సులో ట్రాఫిక్ డీసీపీ-× జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ-× జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ సీ ఎచ్ . శ్రీధర్, కేఎల్ఎచ్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐ విజయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు .

# బాల్య మిత్రుల సమక్షంలో వైభవంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు



**ఆమనగల్లు (క్రైమ్ మిర్రర్):** ఆమనగల్లు జడ్.పి.హెచ్.ఎస్ లో 1992 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులంతా కలిసి సహృదయ ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ ఫౌండేషన్ లోని సభ్యుల 25 సంవత్సరాల వివాహ వార్షికోత్సవ వేడుకలు బాల్యమిత్రుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించుకున్నారు. ఫౌండేషన్ సభ్యుల సమిష్టి కృషితో ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సభా వేదిక నిర్మాణం, సరస్వతీ మాత విగ్రహం వీటి నిర్మాణం సహృదయ ఫౌండేషన్ సభ్యుల సమిష్టి సహకారంతో చేపట్టారు. ఈ ఫౌండేషన్ లో సభ్యులైనటువంటి గంగిశెట్టి వెంకటేష్ దంపతులు, ఉప్పు వెంకటేష్ దంపతులు, గుర్రం కేశవులు దంపతులు 25 సంవత్సరాల వివాహ వసంతాల మహోత్సవాన్ని సహృదయ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమనగల్ మున్సిపల్ 10వ డివిజన్ కౌన్సిలర్ కోగూరి అనితా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మిత్రులందరికీ వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకలలో పాలుపంచుకున్నారు. అలాగే ఫౌండేషన్ అభివృద్ధి కొరకు ప్రణాళికలను, సూచనలను, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలపై పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంద వేణుగోపాల్, రవి ప్రసాద్, రేగట్టే శ్రీనివాసులు, రామచంద్రయ్య, సత్యం గౌడ్, అమర్నాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, దాస కుమార్, ఎంగలి రమేష్, గోవర్ధన్ రెడ్డి, భావండ్ల రమేష్, శంకరయ్య, గోజే ఆనంద్, చెరుకు జనార్ధన్, అవ్వారి పాండయ్య, ఏలే శివ కుమార్, కూన శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు

**చేనేత కార్మికులు ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్ :** జిల్లాలోని చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ 15 నుండి మే13 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా సుమారు 10,323 మంది చేనేత కార్మికులు నివసిస్తున్నారని ఆయా మండలాలు, గ్రామాలలో ఈ నెల 16వ తేదీ నుండి ఆరోగ్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆరోగ్య శిబిరాలలో ప్రభుత్వ వైద్యులు అయిన జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్ కంటి వైద్యుడు, ఆర్థోపెడిషియన్ ఎముకల వైద్యుడు పాల్గొని చేనేత కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయ బడతాయని తెలిపారు. ఈ శిబిరాలలో చేనేత కార్మికులకు రక్తపోటు పరీక్షలు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎముకల సమస్యల నిర్ధారణతో పాటు వివిధ దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు . వ్యాధుల తీవ్రతను బట్టి రిఫరల్ హాస్పటల్ తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు . శిబిరాల సమయం, తేదీలను ఆయన వెల్లడించారు. ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. చేనేత కార్మికుల కోసం ఏర్పాటు చేసే ఆరోగ్య శిబిరాల తేదీలు, ప్రదేశాలు ను కలెక్టర్ వెల్లడించారు. ఏప్రిల్ 16 వ తేదీ ఆలేరు మండలం గౌడ సంఘం మందిరం, ఏప్రిల్ 17వ తేదీ ఆత్మకూరు మండలం పీహెచ్సీ ఆత్మకూరు, ఏప్రిల్ 18 న యు పి హెచ్ సి భువనగిరి, ఏప్రిల్ 20వ తేదీ నుండి 23 వ తేదీ వరకు చౌటుప్పల్, కొయ్యలగూడెం, కుంట్లగూడెం ప్రాంతాలు, ఏప్రిల్ 24న పిహెచ్సి మోటకొండూరు, ఏప్రిల్ 25వ తేదీ పిహెచ్సి మోత్కూర్, ఏప్రిల్ 27 నుండి వచ్చేనెల మే 02 వరకు పోచంపల్లి సొసైటీ డైయింగ్ హౌస్, మే 5వ తేదీన పిహెచ్సి రాజాపేట, మే 5, 6 తేదీ లలో సిహెచ్సి రామన్నపేట, మే 7వ తేదీ పిహెచ్సి వలిగొండ, మే 8వ తేదీ పిహెచ్సి యాదగిరిగుట్ట, మే 11వ తేదీ పిహెచ్సి గుండాల, మే 12వ తేదీ పిహెచ్సి నారాయణపూర్, మే 13వ తేదీ పుట్టపాక క్లస్టర్ బిల్డింగ్ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడతాయని, కావున జిల్లాలోని చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# లక్ష్య సాధనకు ఆర్థిక పరిస్థితులు అడ్డు కాకూడదనే సంకల్పంతో...

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన యువత ఆర్థిక పరిస్థితుల కారణంగా ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లించలేక తమ లక్ష్యాన్ని వదులుకుంటున్నారని అలాంటి వారికోసం వారి లక్ష సాధన కోసం ఆర్థిక పరిస్థితులు అడ్డుకాకూడదని లక్ష్యంతో పోలీస్ ఉద్యోగాల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కడ్తల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కోచింగ్ సెంటర్ ను బుధవారం ఆయన కడ్తాల్ సీఐ గంగాధర్,ఎస్ఐ వరప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పెడదారులు పట్టకుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించటానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఆర్థిక పరిస్థితులు సహకరించని వారికి ఇదొక సువర్ణవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మొదటగా కర్కల్ పహాడ్ లో కోచింగ్ సెంటర్ ప్రారంభించామని, త్వరలోనే కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభిస్తామని రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో ప్రతిభావంతులైన యువత, ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి కోచింగ్ తీసుకోలేక తమ కలలను మధ్యలోనే వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కోచింగ్ ఫీజులుహాస్టల్ ఖర్చులు, ప్రయాణ వ్యయాలు ఇవన్నీ భరించలేక చాలా మంది యువత తమ లక్ష్యాలకు దూరమవుతున్నారని, అలాంటి నిరుపేద యువతకు అండగా నిలవడానికే ఈ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు.అనే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కడ్తల్ సీఐ గంగాధర్ గారు, ఎస్సై వరప్రసాద్ గారు మాట్లాడుతూ..లి గ్రామీణ యువత సమస్యలను అర్థం చేసుకుని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ యువత కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, గ్రామీణ నిరుపేద యువతకు నిజమైన మార్గదర్శకంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిలుస్తున్నారని కడ్తాల్ సీఐ గంగాధర్ ఎస్సై వరప్రసాద్ కొనియాడారు. సరైన దిశలో కృషి చేస్తే గ్రామీణ యువత కూడా పోలీస్ శాఖలో ఉన్నత స్థానాలు సాధించగలరని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తేజీ రామ్ తో పాటు పరిసర గ్రామాల సర్పంచ్ లు రామ్ చందర్, అమర్ సింగ్, చిట్టి రమేష్ నాయక్, దాస్ నాయక్, రమేష్ నాయక్, వార్డు సభ్యులు ,విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వ, బిక్షు, స్థానిక నాయకులు జలాల్, సురేందర్, మహేష్, జహంగీర్, రఘు, లింగం, మల్లేష్ నాయక్, నాగేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయడం కోసం కృషిచేస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు మండల కేంద్రంలో జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రోడ్డు పనుల గురించి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో మాట్లాడగా స్పందించిన బీర్ల ఐలయ్య బిటి రోడ్డు బదులు సీసీ రోడ్డు వేసి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్కి అధికారులకి సూచించారు.డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయడం కోసం కృషి చేస్తున్న బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,స్థానిక వార్డ్ మెంబర్ బూడిద శేఖర్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్,రాయిపల్లి గ్రామ ఉప సర్పంచ్ పంజాల రామకృష్ణ గౌడ్,వంగరి బుచ్చి రాములు,నల్ల నర్సయ్య,బీసు నరహరి,లోడి నర్సయ్య గౌడ్, శ్రీను గౌడ్,జెట్ట శ్రీను,తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రైతు సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీలో చిట్యాల మండలం నుండి మరోసారి ఇద్దరు నాయకులకు అవకాశం లభించింది.నల్లగొండ పట్టణంలో మంగళవారం నాడు జరిగిన రైతు సంఘం జిల్లా మహాసభల లో మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఐతరాజు నర్సింహా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గా,వెలిమినేడు గ్రామానికి చెందిన మాజీ యం పి టి సి మెంబర్ అరూరి శ్రీను జిల్లా కమిటీ సభ్యులు గా ఏక గ్రీవంగా ఎంపికైనట్లు ఐతరాజు నర్సింహా తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన రైతు సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు, మహాసభల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఈ నెల 23 నుండి 25 వ తేదీ వరకు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు ప్రతినిధులు గా ఎన్నుకోబడినట్లు తెలిపారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో లక్ష తమలపాకులతో ఆకు పూజా కార్యక్రమం

**పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ఏప్రిల్ 15, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో గల కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి విశేషంగా నిర్వహించిన లక్ష తమలపాకుల పూజా కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ఆలయ ఈ.వో లావణ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్ద రాజేశ్వరి, మాజీ ధర్మకర్తలు ముద్ద కళ్యాణ్, మధు సాగర్, యాదిరెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చందిప్ప గ్రామంలోని మరకత శివలింగం కథలో నరేష్ శివుడెంచుకున్న నామకరణ భక్తుడు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శివాలయాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన నరేష్... చీకట్లో ఐదు ఏండ్లు దీపం పెట్టిన పూజారి బుచ్చప్ప మరియు నరేష్ లు... ఐదేండ్లు గా మహాశివరాత్రి రోజున వచ్చే లక్షల రూపాయల లెక్కలు ఎక్కడ ఎవరి దగ్గర ఉన్నాయి!!!!

ప్రతీ సంవత్సరం ఒక్కో అధ్యక్షుడు?... అభిషేక టికెట్లు, డోనేషన్లు, డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయి? 2007 లో ధూపదీప నైవేద్యాలకు నోచుకోని చందిప్ప మరకత శివలింగం అనే శీర్షికను నరేష్ ఆంధ్రభూమి లో ప్రచురించారు... దాతలను ఒక పక్క వేద పండితులను మరో పక్క సమీకరించి గుడి నిర్మాణానికి కృషి చేసిన నరేష్...మహాశివరాత్రి రోజున వేలాది భక్తుల ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడికి పోతుంది? ఎవరికి దగ్గరుంది? చందిప్ప మరకత శివలింగం వ్యవహారం లోతుగా చట్ట పరమైన విచారణ అవసరం...

**నరేష్ ఇచ్చిన పిర్యాదుకు పోలీసుల విచారణ ఎక్కడ?**

ఎండోన్ మెంట్ శాఖ కు ఇచ్చిన పిర్యాదు మందుకు సాగదా? హిందూ ధర్మాన్ని కాపాడే హిందూ సంఘాలు ఎం చేస్తున్నాయి? గుడి మాణ్యం ఎవరి ఆధీనంలో ఉంది? భక్తి పేరిట అడుగడుగునా హుండీలు... భక్తులకు నామ మాత్ర సేవలు... శంకర్ పల్లి మున్సిపల్, ఎప్రిల్ 14 : శంకర్ పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో ఉన్న మరకత శివలింగం ప్రస్తుతం ఎంతోమంది భక్తుల ఆరాధనకు కేంద్రంగా మారింది. నేటి రోజుల్లో ఈ ఆలయానికి వందల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. కానీ కొన్ని సంవత్సరాల క్రితం ఇదే ప్రదేశం చాలా మందికి తెలియని స్థితిలో ఉండేదని నరేష్, స్థానికులు చెబుతున్నారు. ఆ సమయంలో 2007 శివ రాత్రి నాడు శంకర్ పల్లికి చెందిన కీ.శే.లు సాయిలు కుమారుడు ఆర్.నరేష్ కుమార్ తన అన్న శ్రీరాం సమాచారం మేరకు ఈ చందిప్ప గ్రామానికి వెల్లడం జరిగింది... అదే రోజు ధూప దీప నైవేద్యాలకు నోచుకోని చందిప్ప మరకత శివలింకం అన్న శీర్షికను రాయడంతో ఆంధ్రభూమి లో ప్రచురితమయ్యింది. అప్పుడు నగరంలోని తనికెళ్ల భరణి బంధువులు సీతమ్మ, కళ్యాణి, సాంబశివ మూర్తి, సనత్ కుమార్ లు చందిప్పకు వచ్చి నరేష్ ఆద్వర్యంలో పూజలు, అభిషేకలు చేశారు. వీరు బ్రహ్మీ ముహూర్తంలో పూజలు చేయడం నచ్చని కొద్ది మంది వాదనకు దిగడం తో వారు వెల్లి పోయారు. అక్కడి నుండి నరేష్ బుచ్చప్ప అనే పూజారిని నియమించుకొని ప్రతీ పౌర్ణమి కి, పండుగలకు చందిప్ప గ్రమానికి వెల్లి పూజలు చేస్తూ చీకట్లో ఉన్న ఆ శివుడుడికి 5 ఏండ్లు దీపం పెట్టే వారు. అలా పూజలు చేస్తున్న తరుణంలో శంకర్ పల్లికి చెందిన అయ్యప్ప గుడి వద్ద వీడియో రావు అనే భక్తున్ని కలిసి ఈ శివలింగం ఫోటో చూయించిన నరేష్ అతనిని ఆ గ్రామానికి తీసుకెల్లడం జరిగింది. ఐదు సంవత్సరాలు తాను పడ్డ కష్టాన్ని భక్తిని చెప్పి గుడిని కట్టించడానికి ఒప్పించచారు. అప్పుడు ఆ గ్రామానికి చెందిన కొద్ది మందిని శేఖర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, భూపాల్ రెడ్డి, నర్సింలు, మొగులయ్య, మల్లారెడ్డి, మోహన్, ప్రకాశ్ ఇంకా కొద్ద మంది యువకులు శ్రీనివాస్, రాము, రాజేందర్ రెడ్డి, చిన్న శ్రీనివాస్, శివ, మల్లేశ్ తదితర యువకులతో మాట్లాడుతూ మీరు అండగా ఉంటే గుడి నిర్మాంచి మీ గ్రామానికి అందిస్తానని, తన పరపతితో అనేక భక్తి కార్యక్రమాలు చేసి మీ ఊరికి పేరు వచ్చేలా చేస్తానని చెప్పడంతో వారు ఒప్పుకున్నారు. అప్పుడు దాత వీడియో రావుతో గుడి, మరొక దాత సుధాకర్ రెడ్డి తో గుడి చెందిన ఒక గదిని, భక్తుల సౌకర్యార్థం బాత్రూంలను నిర్మింప చేయడం జరుగింది. అలా ఈ ఆలయ అభివృద్ధి కోసం తన సొంత సంపాదనను పక్కకు పెట్టి, తన సేవలను చూసి అభిమానించే అధికారులను ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఎస్సై తదితరుల నుండి రోడ్లు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలను సమకూర్చారు. అంతే కాకండా ఈ ఆలయాన్ని ఇతర ప్రాంతాలకు పరిచయం చేయాలన్న ఆకాంక్షతో ఞఞఞ.ఎఞ్లుఅనఅజూజూఫ్వఎజూశ్రీవ.ఙశీఎ అనే వెబ్ సైట్ ను ఏర్పాటు చేయించడం జరిగింది. ఇంకా స్టికర్లను, పాంప్లెట్లను, పోస్టర్లను ముద్రించి భక్తులకు పంచడం జరిగింది. తనకు తెలిసిన వేద పండితులను తీసుకొని వచ్చి ఉదాహారణ కు రాజ్ గోపాల్ శర్మ, సురేశ్ శర్మ ఇంకా ఎంతో మందిని తీసుకొచ్చి హోమాలు, యజాలు చేయించారు. దేశ భక్తి పట్ల, ప్రకృతి పట్ల, దేశ మిలటరీ పట్ల పిల్లలకు అవగాహణ కల్పిస్తూ పురాతన ఆలయాల విషిష్ఠతలను తెలియ చేశారు. ఆ తరుణం లోనే 2015లో భక్తి టీవీ కోటి దీపోత్సవంలో ఉత్తమ ధర్మకర్తగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. అప్పుడే ఈ మరకత శిలింగం తెలుగు రాష్ట్రాలకు పరిచయం కావడం జరిగింది. ఈ ఆలయాన్ని తాను ఎలా అభివృద్ధి చేశానో అన్న వివరాలను కూలకశంగా ఒక పుస్తకాన్ని ముద్రించి సాక్షాలను అందరికీ తెలిసేలా చేశారు. అలా రామదాసులా రాత్రి పగలూ కష్ట పడుతూ బ్రహ్మీ ముహూర్తంలో పూజలు చేస్తూ, భక్తి భావాన్ని తెలిసేలా ప్రచారం చేశారు. నరేష్ చూపిస్తున్న భక్తి ని సేవలను పొందిన వేలాది మంది భక్తులు నరేష్ పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలు సన్మాన సత్కారాలు చూసి కమిటీలోని కొద్ది మందికి ఈర్షా ద్వేశం పెరిగింది. ఇందులోని భాగంగానే సంక్రాంతి నాడు 2016 జనవరి 14 శుక్రవారం బంగ్లగడ్డ లో ఉన్న ఆంధ్ర భక్తులు గుడికి వచ్చి పూజలు చేస్తుండగా ఆ గ్రామానికి చెందిన ఆలయ కమిటి ఒక మెంబర్ నరేష్ కు ఫోన్ చేసి మేము మటన్ చికెన్ తిని తాగాము అని, ఆ వచ్చిన భక్తులను పంపించి ఆ చిన్న పిల్లలు చేసే శివ తాండవం నృత్య ప్రదర్శనను ఆపి ఆదివారం నాడు చేయించు అని ఊరు మాదన్న దబాయింపుతో చెప్పడం జరిగింది. దానికి నరేష్ ఒప్పుకోకుండా ఈ కార్యక్రమం ఉంటుందని కమిటీ వాల్లందరికి తాను ముందే చెప్పినట్లు మరొక సారి తెలియ చేస్తూ నృత్య ప్రదర్శన కొనసాగించారు. దీనికి అతను ఆగ్రహంతో ఊరు మాది నేను చెప్పినట్లు వినవా అని తాగి కొద్ది మందితో గుడి దగ్గరికి వచ్చి గొడవ చేశాడని నరేష్ తెలిపారు. అప్పుడు అక్కడికి వచ్చిన మహిళా భక్తులు భయపడి పోవడంతో గత్యంతరం లేక శంకర్ పల్లి పోలీసులకు ఫోన్ చేయడంతో ముస్తఫా మరో ఇద్దరు పోలీసులు అక్కడికి వచ్చారని తెలిపారు. పోలీసుల సమక్షంలోనే చిన్న పిల్లల నృత్య ప్రదర్శన జరిగిందని, కమిటీ మెంబర్లయ్యుండి కావాలని ఈ గొడవ సృష్టించినందుకు తాను పోలీసులకు పిర్యాదు చేసినందుకు తన శిల పలకం పగులగొట్టి, గుడికి సంబందించిన తన ఫోటోలను చింపి బావిలో వేశారని నరేష్ కుమార్ తెలిపారు. ఈ గొడవ కారణంగా హిందూ ధర్మానికి మానవత్వానికి అక్కడ తనకు రక్షణ లేదని గ్రహించి పోలీసులకు పిర్యాదు ఇచ్చి మౌనంగా ఉన్నానని నరేష్ తెలిపారు. అవే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన ఈ ఆలయానికి సంబంధించి గత చరిత్రను ఒకసారి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు. చందిప్ప గ్రామంలోని ఈ శివలింగానికి సంబంధించిన కథలో నరేష్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. నరేష్ శంకర్ పల్లికి చెందినవాడని స్థానికులు చెబుతున్నారు. ఒకప్పుడు ఆలయం చుట్టూ పంట పొలాలు, ముళ్ళ కంచెలతో నిర్లక్ష్యంగా దుర్గంధంలో ఉండేదని తెలుస్తోంది. ఆ పరిస్థితుల్లో కూడా నరేష్ స్వామివారిని దర్శించి అభిషేకం చేశాడని సమాచారం. ఈ శివ లింగం ఆ గదిలో ఉన్నట్లు అప్పట్లో 2007 శివరాత్రి నాడు మల్లా రెడ్డి అనే వృద్ధుడు తెలిపినట్లు నరేష్ పేర్కొన్నారు. నరేష్ అభిషేకం చేసి హారతి ఇస్తున్న సమయంలో హారతి వెలుగులో శివలింగం ఆకుపచ్చ కాంతితో మెరుస్తూ కనిపించిందని ఆయన వివరించారు. ఆ సంఘటన తనకు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిందని కూడా చెప్పారు. ఆకుపచ్చ రంగులో కనిపించే శివలింగాన్ని మరకత శివలింగం అని పిలుస్తారని తాను స్వాతి బుక్ లో చదివినట్లు తెలిపారు. ఈ గదిలో ఉన్న శివలింగం పైన ఉన్న రాల్లు భవిష్యత్తులో ఎక్కడ జారి పడతాయో అని జాలి పడి ధూప దీప నైవేద్యాలకు నోచుకోని చందిప్ప మరకత శివలింగం అని వార్త రాసి ఆంధ్రభూమి కి పంపించడం జరిగిందన్నారు. చందిప్ప గ్రామంలోని ఈ శివలింగానికి "మరకత శివలింగం" అని నామకరణం చేసిన వ్యక్తి నరేష్ అన్న సంగతి అందరికి తెలిసిందే. అప్పటి వరకు ఈ శివలింగం గురించి ఎక్కువగా ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. తాను చేసిన ప్రయత్నాల వల్లే ఈ ఆలయం వెలుగులోకి వచ్చిందని నరేష్ తెలిపాడు. అప్పటి నుండి అనేక మంది భక్తులు ఈ ఆలయానికి రావడం తో శంకర్ పల్లి లోని తన సొంత ఇంటిలో టిఫిన్లు, భోజనాలు పెట్టడం, వృద్ధులకు అత్యవసరమైన కాలకృత్యాల నిమిత్తం కూడా తన ఇంటిని ఉపయోగించానని తెలిపారు. ఈ అభివృద్ధిలో తన పాత్రను ఆ భగవంతుడే ఎంచుకున్నాడన్న విషయాన్ని కమిటి వాల్లు మరచి ధర్మాన్ని న్యాయాన్ని సమాధి చేస్తున్నారని నరేష్ తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి తాను కూలీగా రాజుగా పని చేసిన తీరును అందరు కండ్లతో చూశారని తెలిపారు. అప్పట్లో దాతలను సంప్రదించి గుడి నిర్మాణానికి నిధులు సమీకరించానని ఆయన తెలిపారు. దాతల నుంచి వచ్చిన విరాళాలతో ఆలయం నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం వచ్చిన డబ్బులు ఆలయ అభివృద్ధికే వినియోగించాలనే ఉద్దేశంతోనే తాను పనిచేశానని నరేష్ వివరించాడు. కానీ ఆ తరువాత కమిటీ స్వార్థపరుల వల్ల తాను అలాగే ధర్మ కర్తగా ఉంటే వారికి సౌకర్యంగా ఉండదని, గొడవ చేశారని తెలిపారు. ఈ విషయాలన్నింటిని సాక్షాలతో (హుండీ దొంగతనం జరిగిన విషయం కూడా) శంకర్ పల్లి పోలీసులకు రెండు సార్లు పిర్యాదు చేశానన్నారు. ఈ దుర్మార్గం వల్ల తాను ఆలయానికి దూరమయ్యానని ఆయన చెబుతున్నాడు. మహాశివరాత్రి రోజున ఈ ఆలయానికి వేలాది భక్తులు వస్తున్నారు. ఒక్క శివరాత్ర నాడే లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుందని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అభిషేకానికి ఒక్క టికెట్ ధర రూ.150గా మరొక సారి రూ.200గా ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా భక్తులు ఇచ్చే విరాళాలు కూడా పెద్ద మొత్తంలో వస్తున్నాయని పత్రికల్లో ప్రచురిత మవుతుంది. ఈ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయనే ప్రశ్నను నరేష్ తో పాటు దాతలు, భక్తులు లేవనెత్తుతున్నారు. ఆలయానికి వచ్చే ప్రతి రూపాయి కూడా అభివృద్ధికే వినియోగించాలనే ఉద్దేశంతోనే భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ గుడిలో ఏర్పాటు చేసిన నాలుగు హుండీలు, టికెట్లు, ప్రత్యేక టికెట్లు, మరియు గుడి వారు ఇచ్చే పాలు మాత్రమే శివునికి పోయాలని ఒక రూల్ పెట్టడం ఏ శాస్త్రంలో ఉందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడి లావా దేవీల పై, అభివృద్ధి పై గ్రామ సభలో లిఖిత పూర్వకంగా చూపడం, చెప్పడం, అలాగే పోలీసులకు తెలియ చేయడం, ఎండోన్మెంట్ శాఖకు కూడా ఇవ్వాలన్న నిబంధనలున్నాయి. వీటన్నింటి పై నరేష్ కుమార్ పిర్యాదిచ్చినప్పటికి ఇటు పోలీసులు కాని అటు ఎండోన్మెంట్ శాఖ వారు కానీ చర్యలు తీసుకోవడం లో జాప్యం జరగుతుందని భక్తులు పేర్కొంటున్నారు. వెంటనే ఎండోన్మెంట్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వోలు స్పందించి, గుడిలో జరుగుతున్న వ్యవహారం తీరుపై, అలాగే గుడి మాన్యం కింద ఉన్న వందల ఎకరాల భూమిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భక్తులు, దాతలు, నరేష్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.

